# ఆటో డ్రైవర్లకు బీమా చెల్లిస్తా



హైదరాబాద్ పెన్ పవర్: రాజన్న సిరిసిల్ల జిల్లాలోని 5 వేల మంది ఆటో డ్రైవర్లందరికి రూ.5 లక్షల ప్రమాద బీమా కోసం అవసరమైన ప్రీమియాన్ని తానే చెల్లిస్తానని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ హామీ ఇచ్చారు. సోమవారం సిరిసిల్లలోని తెలంగాణ భవన్‌లో జిల్లాలోని ఆటో డ్రైవర్లతో సమావేశమయ్యారు. కేటీఆర్ మాట్లాడుతూ.. భారాస హయాంలో అసంఘటిత రంగంలోని డ్రైవర్లకు రూ.5 లక్షల ప్రమాద బీమా అమలు చేసిందని గుర్తుచేశారు. ఎన్నికల ముందు

- మిగతా 2లో...


# పెన్ పవర్

## తెలంగాణ రౌండప్

మంగళవారం 18 నవంబర్ 2025 పేజీలు 8


- దుండిగల్ భూముల్లో అధికారులతో పర్యటించిన ఉప ముఖ్యమంత్రి బట్టి..
- డిసెంబర్‌లో గ్లోబల్ సమ్మిట్ సమావేశాలు..
- సర్వే నెం.453, 454 ప్రభుత్వ భూములు అనువైనవి ఎంపిక..
- రింగ్ రోడ్డుకు ఆనుకొని ఉన్న భూములు గ్లోబల్ సమ్మిట్‌కి అనుకూలం..






# గ్లోబల్ సమ్మిట్ వేదికకు స్థల పరిశీలన..

**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, నవంబర్ 17:** డిసెంబర్ 2025లో నిర్వహించనున్న ప్రతిష్టాత్మక గ్లోబల్ సమ్మిట్ కోసం వేదిక ఎంపిక నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్వయంగా స్థల పరిశీలన చేపట్టారు.. దుండిగల్ మండలం పరిధిలోని ప్రభుత్వ భూములు సర్వే నెంబర్. 453, 454ను పూర్తి వివరాలతో అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు.. ఈ పరిశీలన పర్యటన కార్యక్రమంలో స్పెషల్ చీఫ్ సెక్రటరీ జయేష్ రంజన్ (ఐఏఎస్), జిల్లా కలెక్టర్ మను చౌదరి (ఐఏఎస్), ఇ.వి. నర్సింహా రెడ్డి (ఐఏఎస్) పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.. స్థల పరిశీలన అనంతరం ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క మాట్లాడుతూ.. తెలంగాణ రైజింగ్ విజన్ 2047 దిశగా ముందుకు వెళ్తుందని, తెలంగాణ అభివృద్ధిని అంతర్జాతీయ స్థాయిలో ప్రదర్శించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు..తెలంగాణ రైసింగ్ విజన్ 2047 లో భాగంగా ప్రపంచ పెట్టుబడిదారులను ఆకర్షించేందుకు గ్లోబల్ సమ్మిట్ వేదిక కీలకం కానున్నదని అన్నారు.. హైదరాబాద్‌కు ఉన్న అనుకూల వాతావరణం, మెరుగైన మౌలిక వసతులు మరియు ఉన్నత నైపుణ్యం కలిగిన మానవ వనరులు పెట్టుబడిదారులను మరింత ఆకర్షిస్తున్నాయని పేర్కొన్నారు.. ఈ సమ్మిట్ ద్వారా రాష్ట్రానికి అధిక స్థాయి పెట్టుబడులకు అవకాశాలు విస్తరించనున్నాయని ఉప ముఖ్యమంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు..అధికారుల ఫీల్డ్ రిపోర్ట్‌తో స్థల సాధ్యత, రోడ్డు కనెక్టివిటీ, రహదారి విస్తరణ, పార్కింగ్, సదుపాయాల ఏర్పాట్లపై అధికారులు వివరాలు సమర్పించారు.. వేదిక రూపకల్పన, కార్యక్రమ నిర్వహణకు అవసరమైన లాజిస్టిక్స్‌పై చర్చించారు..పాల్గొన్న అధికారులు.. ఈ పరిశీలనలో జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి, ఆర్.డీ.ఓ. టి. శ్యామ్‌ప్రకాష్‌తో పాటు రెవెన్యూ, మున్సిపల్, పోలీసు శాఖల అధికారులు పాల్గొన్నారు..



దుండిగల్ గండిమైసమ్మ మండలంలో గ్లోబల్ సమ్మిట్ వేదికకి, స్థల పరిశీలనలో డిప్యూటీ సీఎం బట్టి..

# ప్రాజెక్టుల పెండింగ్ సమస్యలు పరిష్కరించండి



హైదరాబాద్ పెన్ పవర్:కృష్ణా, గోదావరి నదీ పరీవాహకాల్లో దీర్ఘకాలం నుంచి పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులకు అనుమతులివ్వాలని, కీలకమైన ఇతర సమస్యలను వెంటనే పరిష్కరించాలంటూ కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్‌ను రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కోరారు. ఈ మేరకు పలు అంశాలతో సోమవారం ఆయనకు లేఖ రాసినట్లు తెలిసింది. నదీజలాల్లో రాష్ట్ర నీటి హక్కులు కాపాడాలని, ప్రాజెక్టులకు కేంద్ర జల సంఘం నుంచి అనుమతులు వచ్చేలా ఆదేశాలివ్వాలని కోరారు. కేంద్ర ప్రభుత్వ పథకాల ద్వారా రాష్ట్రంలో నిర్మాణాలు పూర్తయ్యే దశలో ఉన్న పలు ప్రాజెక్టులకు ఆర్థికసాయం అందించాలన్నారు. “90 టీఎంసీల నీటి కేటాయింపులకు

-2 లో

# సౌదీలో ఘోర బస్సు ప్రమాదం.. బాధితులను ఆదుకోవాలన్న కేసీఆర్

- ఉమ్రా యాత్రికులతో వెళుతున్న బస్సు దగ్ధం.. 42 మంది మృతి
- మృతుల్లో హైదరాబాద్ మల్లేపల్లికి చెందిన 16 మంది
- ఘటనపై బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తీవ్ర దిగ్భ్రాంతి
- ప్రభుత్వం సచివాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు



హైదరాబాద్ పెన్ పవర్:సౌదీ అరేబియాలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో తెలంగాణకు చెందిన పలువురు యాత్రికులు మరణించారు. ఉమ్రా యాత్రలో భాగంగా మక్కా నుంచి మదీనా వెళుతున్న బస్సు అగ్నిప్రమాదానికి గురవడంతో 42 మంది సజీవదహనమయ్యారు. ఈ ఘటనపై బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఉమ్రా యాత్ర ముగించుకుని మదీనాకు వెళుతున్న

-2 లో

# రూ.80 లక్షలతో పౌరసత్వం..కరేబియన్ దీవుల్లో ఐబొమ్మ రవి లగ్జరీ లైఫ్...2022 నుంచి అక్కడే..




హైదరాబాద్ పెన్ పవర్:ఐబొమ్మ నిర్వాహకుడు ఇమ్మడి రవి కేసు విచారణలో కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. 2022లో భారత పౌరసత్వాన్ని వదులుకున్న ఇమ్మడి రవి.. 2022లో కరేబియన్ పౌరసత్వాన్ని తీసుకున్నట్లు గుర్తించారు. రూ. 80 లక్షలు చెల్లించి కరేబియన్ పౌరసత్వం పొందాడు రవి. 2022 నుంచి కరేబియన్ దీవుల్లో ఉంటున్నాడు ఐ బొమ్మ రవి.హైదరాబాద్, వైజాగ్‌లో ఉన్న ఆస్తులను అమ్మే యోచనలో ఉన్నాడు రవి. ఈ క్రమంలోనే మూడు రోజుల క్రితం హైదరాబాద్ కు వచ్చాడు రవి. ప్రైవేట్ రియల్ ఎస్టేట్ సంస్థతో ఒప్పందం కుదుర్చుకున్న రవి ..ముస్లిం అమ్మాయిని ప్రేమ వివాహం చేసుకున్న రవి కొన్నాళ్లకే విడిపోయారు. టెక్నాలజీ పరంగా దిట్ట కావడంతో ఐబొమ్మను క్రియేట్ చేసిన రవి.. ఓటీటీ కంటెంట్‌ను డీఆర్ఎమ్ టెక్నాలజీ ద్వారా హ్యాక్ చేసి అప్‌లోడ్ చేస్తున్నాడు. మూవీరూల్జ్ ద్వారా కంటెంట్ తీసుకుని HDలోకి మారుస్తున్నాడు రవి.. 60 వెబ్‌సైట్లు క్రియేట్ చేసి పైరసీ కంటెంట్‌ను పోస్టు చేస్తున్నాడు. ఇప్పటి వరకు వందల కోట్లు రూపాయలు సంపాదించినట్లు గుర్తించారు పోలీసులు. కరేబియన్ దీవుల్లో విలాసవంతమైన జీవితం గడుపుతున్నాడు రవి.తెలుగు సినిమాలను పైరసీ చేస్తూ సినీ ఇండస్ట్రీకి, పోలీసులకు సవాలుగా మారిన ఐబొమ్మ నిర్వాహకుడు ఇమ్మడి రవి ఎట్టకేలకు పోలీసులకు చిక్కిన సంగతి తెలిసిందే. నవంబర్ 15 శనివారం ఉదయం నెదర్లాండ్స్ నుంచి హైదరాబాద్?కు వచ్చిన రవిని కూకట్?పల్లిలో పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. రవి విదేశాల్లో ఉంటూ పైరసీ తతంగాన్ని నడిపాడు. అందుకు స్థానికంగా ఉన్న కొద్దిమంది వ్యక్తుల సహకారం కూడా తీసుకున్నాడు. ఇటీవల ఈ పైరసీకి సహకరిస్తున్న పలువురిని పోలీసులు అరెస్టు చేసిన సంగతి తెలిసిందే.

## సౌదీలో ఘోర బస్సు ప్రమాదం.. బాధితులను ఆదుకోవాలన్న కేసీఆర్

- మొదటి పేజి తరువాయి

యాత్రికుల బస్సు తెల్లవారుజామున 1:30 గంటలకు బదర్–మదీనా మార్గమధ్యంలోని ముఫరహత్ వద్ద ఓ డీజిల్ ట్యాంకర్‌ను ఢీకొట్టింది. దీంతో బస్సులో భారీగా మంటలు చెలరేగి, నిద్రలో ఉన్న ప్రయాణికులు అగ్నికి ఆహుతయ్యారు. మృతుల్లో 20 మంది మహిళలు, 11 మంది చిన్నారులు ఉన్నట్లు సమాచారం.ఈ దుర్ఘటనలో మరణించిన వారిలో హైదరాబాద్‌లోని మల్లేపల్లి బజార్‌ఘాట్‌కు చెందిన 16 మంది ఉన్నట్లు అధికారులు గుర్తించారు. ఈ ఘటన పట్ల విచారం వ్యక్తం చేసిన కేసీఆర్, మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే స్పందించి మృతుల కుటుంబాలను ఆర్థికంగా ఆదుకోవాలన్నారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని ఆయన కోరారు.

ప్రమాదం నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం సచివాలయంలో ఒక కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేసింది. బాధితుల వివరాల కోసం 79979 59754, 99129 19545 నంబర్లలో సంప్రదించాలని అధికారులు సూచించారు.

## ప్రాజెక్టుల పెండింగ్ సమస్యలు పరిష్కరించండి

- మొదటి పేజి తరువాయి

గాను సవరించిన పాలమూరు–రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టు డీపీఆర్‌ను కేంద్ర జల సంఘానికి సమర్పించాం. 45 టీఎంసీలు గోదావరి జలాల మళ్లింపు, మైనర్ ఇరిగేషన్‌లో పొదుపు 45 టీఎంసీలుగా పేర్కొన్నాం. మొదటి దశలో మైనర్ ఇరిగేషన్‌లో పొదుపు కింద ఉన్న 45 టీఎంసీలకు అనుమతులిచ్చేలా చూడగలరు. సమ్మక్కసాగర్ ప్రాజెక్టుకు సంబంధించి సీడబ్ల్యూసీలోని ఇరిగేషన్ ప్లానింగ్ డైరెక్టరేట్ అభ్యంతరాలను నివృత్తి చేశాం. అనుమతులివ్వాల్సి ఉంది. కృష్ణా బేసిన్‌లో నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులకు నీటి కేటాయింపులు చేయాలి. తెలంగాణ, ఏపీల మధ్య కృష్ణాజలాల పునః పంపిణీపై ట్రైబ్యునల్–2 విచారణను వీలైనంత త్వరగా పూర్తిచేసేలా కేంద్రం చొరవ చూపాలి.

పోలవరం–బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టు డీపీఆర్ తయారీకి ఏపీ టెండర్లు పిలిచి రద్దు చేసింది. అయితే, మరొక పేరుతో ఈ ప్రాజెక్టును చేపట్టే అవకాశాలున్నాయి. వరద జలాల మళ్లింపునకు ఈ లింక్ ప్రాజెక్టు చేపడుతుండటంతో ఎగువ రాష్ట్రాలు వాటాలను గుర్తుచేస్తున్నాయి. ఎగువ రాష్ట్రాలు నీటి మళ్లింపునకు పాల్పడితే దిగువన తెలంగాణకు నష్టం జరుగుతుంది. ఈ లింక్ ప్రాజెక్టును ప్రతిపాదిత ప్రాంతం నుంచి కాకుండా మరోచోట నుంచి చేపట్టేందుకు ఏపీ ప్రయత్నించొచ్చు. దాన్ని నిలువరించాల్సిన అవసరం ఉంది. ఆలమట్టి ప్రాజెక్టు ఎత్తు పెంపుపై సుప్రీంకోర్టులో స్టే ఉత్తర్వులు ఉన్నప్పటికీ కర్ణాటక 524.25 మీటర్లకు నిర్మించేందుకు ప్రయత్నిస్తోంది. ఆ రాష్ట్రం ముందుకు వెళ్లకుండా కట్టడి చేయాలి. ప్రధాన మంత్రి కృషి సంచాయ్ యోజన–సాగునీటి సత్వర ప్రయోజన కార్యక్రమం కింద రాష్ట్రంలో గిరిజన ప్రాంతాలు, కరవుపీడిత ప్రాంతాల్లోని ఏడు ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు కేంద్రం తోడ్పాటునందించాలి. ప్రాణహిత–చేవెళ్ల, నారాయణపేట–కొడంగల్, సమీకృత సీతారామ–సీతమ్మసాగర్, పాలమూరు–రంగారెడ్డి, చిన్నకాళేశ్వరం, మోడికుంటవాగు, చనాఖ–కోర్టా(కాలువలు) ప్రాజెక్టులపై కావాల్సిన ఆర్థిక సహాయంపై గత నెల 15న కేంద్రానికి ప్రతిపాదనలు పంపించాం. వెంటనే కేంద్రం దృష్టి సారించాలి" అని ఉత్తమ్ లేఖలో కోరారు.

## ఆటో డ్రైవర్లకు బీమా చెల్లిస్తా

- మొదటి పేజి తరువాయి

ఆటో డ్రైవర్లకు సంవత్సరానికి రూ.12 వేల సాయం చేస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని.. ప్రస్తుతం రూ.24 వేలు బాకీ ఉందన్నారు. జిల్లాలోని 5 వేల మంది ఆటో డ్రైవర్లకు వ్యక్తిగతంగా తాను బీమా చెల్లిస్తానని కేటీఆర్ ప్రకటించారు. వివరాలను బుధవారం సాయంత్రంలోగా తనకు అందజేయాలని వారికి సూచించారు. జాబితా అందిన మూడు, నాలుగు రోజుల్లోనే చెక్కులు పంపిస్తానని హామీ ఇచ్చారు.

## అయ్యప్ప స్వాముల పాదయాత్ర తమిళనాడులోకి ప్రవేశం

హైదరాబాద్ పెన్ పవర్:అయ్యప్ప భక్తుల పాదయాత్ర 36వ రోజుకు చేరుకుంది. కరీంనగర్ భగత్‌నగర్‌లోని అయ్యప్ప స్వామి దేవాలయం నుండి గత నెల 12వ తేదీన గడప నాగరాజు గురుస్వామి ఆధ్వర్యంలో ప్రారంభమైన పాదయాత్ర,తమిళనాడు రాష్ట్రంలోని సేలం చేరుకుంది. సేలం అయ్యప్ప స్వామి దేవాలయంలో 120 మంది పాదయాత్ర అయ్యప్ప స్వాములను ముఖేష్ గురుస్వామి శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో డి. సంపత్ గురుస్వామి, మధుసూదన్ రెడ్డి గురుస్వామి, హరీష్ గురుస్వామి, నటరాజ్ గురుస్వామి, బిట్టు గురుస్వామి, అశోక గురుస్వామి, లడ్డు గురుస్వామి, పూర్ణ గురుస్వామి, గాజే రాజు గురుస్వామి,నరేష్ గురుస్వామి, దామోదర్ గురుస్వామి, ప్రేమ్ గురుస్వామి, కొండాల్ గురుస్వామి, బర్కం శివకుమార్, గడప అనిల్, రామస్వామి గురుస్వామి, శేఖర్ గురుస్వామి తదితరులు పాల్గొన్నారు.

# కవిత Vs హరీశ్..పేలుతున్న మాటల తూటాలు..




**హైదరాబాద్ పెన్ పవర్:**హరీశ్ టార్గెట్ గా ఎమ్మెల్సీ కవిత విమర్శలు చేస్తున్నారు. మాటల తూటాలు పేల్చుతున్నారు. హరీశ్ రావుకు బదులుగా బీఆ ర్ఎస్ ఎమ్మెల్యేలు చింత ప్రభాక ర్, కేపీ వివేకానంద తదితరులు వంది మాగధులు మాట్లాడుతుండ్రు రియాక్టయ్యారు. జూబ్లీహిల్స్ లో ఓటమికి హరీశ్ రావే కారణ మంటూ కవిత చేసిన వ్యాఖ్యలు హాట్ టాపిక్ గా మారాయి. కృష్ణార్జునులు అనుకునే వాళ్లు ఒకరి జబ్బలు ఒకరు చరుచు కుంటున్నారని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ ప్రతిపక్షంగా సరిగా పనిచేయకపోతే తామే ప్రధానప్రతిపక్షంగా ఎదుగుతామని చెప్పుకొచ్చారు. హరీశ్ రావుపై విమర్శలను సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ తిప్పి కొట్టారు. కేసీఆర్ కడుపున రాక్షసి పుట్టడం చాలా బాధాకరమని,

హరీశ్ రావు గురించి మాట్లాడకపోతే కవితకు పొద్దు గడవడం లేదని అన్నారు

కవిత.. రేవంత్ తో వ్యాపారాల కోసం ఇలా విమర్శలు చేస్తున్నారని, అందుకే లేనిపోని విమర్శలన్నీ గుప్పించే పని ముందు పెట్టుకున్నారని అన్నారు. కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే వివేకా నంద్ మాట్లాడుతూ.. కవిత పార్టీ పెట్టుకుంటే పెట్టుకోవాలని అన్నారు. పదేండ్లు బీఆర్ఎస్ లో ఉండి.. ఇప్పుడు కాంగ్రెస్ తో చేతులు కలిపారని అన్నారు. జూబ్లీహిల్స్ కు నాకు ఏం సంబంధం లేదని చెప్పిన కవిత.. ఇప్పుడు ఇలా మాట్లాడటం ఎంత వరకు సమంజసమన్నారు. ఆమె మాటలు కాంగ్రెస్ పార్టీకి లబ్ధి చేకూర్చేలా ఉన్నాయని అన్నారు. “ఎవరి ప్రయోజనం కోసం ఇలా వ్యవహరిస్తున్నారు? కేసీఆర్ కుమార్తెగా కవితను గౌరవిస్తున్నాం.. ఆ గౌరవాన్ని నిలబెట్టుకోవాలి. ఏదైనా మాట్లాడుతామంటే రియాక్షన్ కూడా అదే రీతిలో ఉంటుందన్న విషయాన్ని గుర్తెరగాలి.? అని అన్నారు.

# పెరుగుతున్న ఖర్చులు, అప్పులు, రియల్ ఎస్టేట్.. యువత భవిష్యత్తును మింగేస్తున్నాయ్: శ్రీధర్ వెంబు




**హైదరాబాద్ పెన్ పవర్:**ప్రముఖ దేశీయ సాఫ్ట్ వేర్ సంస్థ జోహో కార్పొరేషన్ ఫౌండర్ శ్రీధర్ వెంబు ప్రస్తుత సమాజ పరిస్థితులపై చేసిన ట్వీట్ తెగ వైరల్ అవుతోంది. పెరుగుతున్న గృహ ఖర్చులు, ఎడ్యుకేషన్ కాస్ట్, వైద్యం, రియల్ ఎస్టేట్ వంటివి దేశ జనాభా భవిష్యత్తుపై తీవ్రమైన ప్రభావం చూపుతున్నాయని అన్నారు. ప్రస్తుతం దీనిపై సామాజిక మాధ్యమాల్లో తీవ్రమైన చర్చ జరగటంతోపాటు వేల మంది ఆయన లేవనెత్తిన అంశాలు ముమ్మాటికీ నిజమే అంటూ సమర్థిస్తున్నారు.

నేటి యువత అప్పుల ఊబిలో చిక్కుకునేలా చేస్తున్న సమాజం తమ స్వంత భవిష్యత్తును నాశనం చేసుకుంటోందని వెంబు అన్నారు. పెరుగుతున్న ప్రాథమిక ఖర్చులతో యువత ఫ్యామిలీ లైఫ్ ఏర్పాటు అంటే పెళ్లి చేసుకోవటం, పిల్లలను కనటం లాంటి వాటికి దూరంగా వెళుతున్నట్లు చెప్పారు. ఇది వ్యక్తిగత సమస్య కాదని.. భవిష్యత్తు సమాజ నిర్మాణంలో ఏర్పడిన లోపమని హెచ్చరించారు. ప్రపంచవ్యాప్తంగా అమెరికా, జపాన్, దక్షిణ కొరియా వంటి దేశాల్లో పడిపోతున్న జనన శాతం ఇప్పటికే ఆందోళన కలిగిస్తోందని శ్రీధర్ వెంబు గుర్తు చేశారు. భారతదేశంలోని మహానగరాలు కూడా ఇదే పరిస్థితిని ప్రస్తుతం ఎదుర్కొంటున్నాయని వివరించారు. పెరుగుతున్న జీవన వ్యయాలతో యువత చాలా విషయాలను వాయిదా వేస్తూ.. సర్వైవల్ మోడ్ అంటే బతకటం కోసం పోరాటంలో మునిగిపోతున్నారని చెప్పారు. శ్రీధర్ వెంబు పోస్టుకు సోషల్ మీడియాలో విస్తృతమైన ఆధరణ లభిస్తోంది. నిజంగానే పెరిగిపోతున్న

ఖర్చులతో యువత పోరాడుతున్నారని అంటున్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో కుటుంబ నిర్మాణం కన్నా బతకడం ప్రధానంగా మారిపోతోందని చాలా మంది ఒప్పుకుంటున్నారు. తర్వాతి తరాలు ఎక్కువ పిల్లలను కలిగి ఉండాలంటే అందుకు అనుగుణంగా ఖర్చులను తగ్గించటం తప్పనిసరిగా వారు చెబుతున్నారు.

ప్రస్తుతం శ్రీధర్ వెంబు చేసిన వ్యాఖ్యలు కేవలం ఆర్థిక చర్చ కాదు.. శాశ్వత అభివృద్ధి, సామాజిక సమతుల్యత, దేశం దీర్ఘకాల జనాభా స్థిరత్వంపై కీలకమైన ప్రశ్నలను లేవనెత్తాయి. యువతకు అందుబాటులో ఉన్న జీవన వ్యయాలతో పాటు సామాజిక మద్దతు వ్యవస్థలూ మారాల్సిన అవసరం ఉందని ఈ చర్చ మళ్లీ గుర్తు చేస్తోంది.

## దమ్మాయిగూడలో చైన్ స్నాచింగ్

**హైదరాబాద్ పెన్ పవర్:** జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో గొలుసు దొంగతనం జరిగింది. దమ్మాయిగూడ వద్ద రహదారిపై నడుచుకుంటూ వెళ్తున్న స్వరూప అనే మహిళ మెడలో నుంచి మూడు తులాల బంగారు గొలుసును అపహరించుకొని దుండగులు పరారయ్యారు. ద్విచక్ర వాహనంపై వచ్చిన ఇద్దరు దుండగులు నడుచుకుంటూ వెళ్తున్న మహిళ మెడలో ఉన్న మంగళసూత్రాన్ని లాక్కొని ఊడాయించినట్లు కుషాయిగూడ ఏసిపి వెంకట్ రెడ్డి తెలిపారు. స్వరూపాన్ని మహిళ ఇళ్లలో పనిచేస్తూ జీవనం సాగిస్తున్నట్లు పేర్కొన్నారు. ఓ ఇంట్లో పనిచేసే బయటకు వెళ్తుండగా ఒక్కసారిగా వెనక నుండి ద్విచక్ర వాహనంపై వచ్చిన ఇద్దరు వ్యక్తులు బంగారు గొలుసును లాక్కెళ్లారని పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఘటన స్థలికి చేరుకున్న పోలీసులు ఘటన జరిగిన తీరును పరిశీలించి సీసీ కెమెరాల ఆధారంగా దర్యాప్తు ప్రారంభించారు

## శ్రీ పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాలకు శాస్త్రోక్తంగా అంకురార్పణ

**హైదరాబాద్ పెన్ పవర్:**తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాలకు ఆదివారం రాత్రి శాస్త్రోక్తంగా అంకురార్పణ జరిగింది. సాయంత్రం 6 నుంచి రాత్రి 8.30 గంటల వరకు పుణ్యాహవచనం, రక్షా బంధనం, ఆలయ నాలుగు మాడ వీధుల్లో సేనాధిపతి ఉత్సవం నిర్వహించిన తరువాత శాస్త్రోక్తంగా అంకురార్పణ ఘట్టం నిర్వహించారు. అంకురార్పణ ఘట్టంలో ముందుగా భగవంతుని అనుజ్ఞ తీసుకుని షోడశోపచారాలు సమర్పించారు. సమస్తమైన విఘ్నాలు తొలగేందుకు విష్వక్సేనారాధన నిర్వహించారు. ఆ తరువాత స్థల శుద్ధి, ద్రవ్యశుద్ధి, శరీర శుద్ధి, ఆత్మశుద్ధి కోసం పుణ్యాహవచనం చేపట్టారు. పుణ్యమైన మంత్రాలను పఠించి కలశంలోని నీటిని శుద్ధి చేయడాన్ని పుణ్యాహవచనం అంటారు. సభాపూజలో భాగంగా భగవంతునికి సాష్టాంగ ప్రణామం సమర్పించి అనుజ్ఞ తీసుకున్నారు. యాగశాలలో ఎవరెవరు ఎలాంటి విధులు నిర్వహించాలనే విషయాన్ని రుత్విక్వరణంలో వివరించారు.

అంకురార్పణ కార్యక్రమంలో ప్రధాన ఘట్టం మృత్సంగ్రహణం. అమ్మవారి ఆలయం వద్దగల శుక్రవారపు తోటలో ఈశాన్య దిశలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ముందుగా శ్రీభూవరాహస్వామివారిని ప్రార్థించి, గాయత్రి అనుష్టానం, భూసూక్తం పారాయణం చేశారు. ధూపదీప నైవేద్యం సమర్పించి మాషాచోప(మినుముల అన్నం) బలిహరణ చేశారు. ఆ ప్రాంతాన్ని గోమూత్రం, గోమేయంతో శుద్ధి చేసి భూమాతను ఆవాహన చేసి వస్త్రసమర్పణగావించారు. భూమాత ఉద్వాసన అనంతరం పుట్టమన్ను తీసుకుని ఆలయానికి వేంచేపు చేశారు. యాగశాలలో వాస్తుదోష నివారణ కోసం హవనం నిర్వహించారు. ఆ తరువాత పాలికల్లో మట్టిని, నవధాన్యాలను ఉంచి పసుపునీళ్లు చల్లి బీజవాపనం చేపట్టారు. అనంతరం నివేదన, బలిహరణ, నీరాజనం, మంత్రపుష్పం, తీర్థప్రసాద గోష్టి నిర్వహించారు.

# ఖైరతాబాద్ పోలింగ్ కు రెడీ

హైదరాబాద్ పెన్ పవర్:తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరో ఉప ఎన్నికకు సిద్ధమవుతున్నారని తెలుస్తోంది. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కాంగ్రెస్ గెలుపుతో వచ్చిన ఉత్సాహంతో మరో ఉప ఎన్నికతో పార్టీ గ్రాఫ్ ను మరింత పెంచాలన్నయోచనలో ఉన్నారు. ఈరోజు ఢిల్లీ పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ లు పార్టీ పెద్దలను కలిసి అనుమతి తీసుకునే అవకాశాలున్నాయి.ప్రధానంగా ఖైరతాబాద్ నియోజకవర్గంలో ఉప ఎన్నికకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సిద్ధమవుతున్నారు. ఇప్పటి వరకూ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత కంటోన్మెంట్, జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో జరిగిన ఉపఎన్నికల్లో గెలిచిన తర్వాత ఖైరతాబాద్ ఉప ఎన్నికకు ఆయన సిద్ధమవుతున్నారని సమాచారం. దానం నాగేందర్ పై ఇప్పటికే అనర్హత వేటు కత్తి వేలాడుతుంది. 2023లో జరిగిన శాసనసభ ఎన్నికల్లో బీఆర్ఎస్అభ్యర్థిగా పోటీ చేసి విజయం సాధించిన దానం నాగేందర్ తర్వాత కాంగ్రెస్ పార్టీకి దగ్గరయ్యారు. మొత్తం పది మంది ఎమ్మెల్యేలు బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ కు చేరువైనా దానం నాగేందర్ ది మాత్రం ప్రత్యేక కేసుగాచూడాలి. ఆయన ఖైరతాబాద్ ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయకుండా 2024



పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా సికింద్రాబాద్ నుంచి పోటీ చేశారు. అందుకే ఆయనపై అనర్హత వేటు పడటం ఖాయమని దాదాపుతేలిపోయింది. దీంతో దానం నాగేందర్ కూడా ముందుగానే రాజీనామా చేసి తిరిగి ఉప ఎన్నికలకు వెళ్లాలన్న యోచనలో ఉన్నారు. ఖైరతాబాద్ నుంచి... అనుకోకుండా వచ్చిన జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అద్భుతమైన విజయం సాధించడంతో ఇక దానం నాగేందర్ కూడా త్వరలోనే రాజీనామా చేస్తారన్న ప్రచారం ఊపందుకుంది. స్పీకర్ అనర్హత వేటు వేయకముందే ముందుగా తన పదవికి రాజీనామా చేయాలని, స్పీకర్ వెంటనే ఆమోదిస్తే మరో ఆరు నెలల్లో ఉప ఎన్నిక జరుగుతుందన్న అంచనాలు వినపడుతున్నాయి. అందుకే పార్టీ ఢిల్లీ నాయకత్వం సూచనలను కూడా పరిగణనలోకి తీసుకున్న తర్వాత దీనిపై క్లారిటీ వచ్చేఅవకాశముంది. ఈ ఊపులోనే ఉప ఎన్నికలకు వెళ్లి ఖైరతాబాద్ ను కూడా ఉప ఎన్నికల్లో గెలుచుకుని తమకు తిరుగులేదని నిరూపించుకోవాలన్న భావనలో రేవంత్ రెడ్డి ఉన్నారు. దీంతో తెలంగాణలో మరో ఉప ఎన్నిక ఖాయమనిపిస్తుంది. దీనికి సంబంధించిన పూర్తి సమాచారం మరో రెండు మూడు రోజుల్లోనే తెలియనుందని సమాచారం.

# ఫ్యాన్సీ నెంబర్ల కోరే వారికి షాక్

హైదరాబాద్ పెన్ పవర్:కొత్త వాహనాలకు ఫ్యాన్సీ నంబర్లు కావాలనుకునే వారికి తెలంగాణ సర్కార్ షాక్ ఇచ్చింది. ప్రత్యేక నంబర్ల రిజిస్ట్రేషన్ ఫీజులను మూడు రెట్లు పెంచుతూ ఉత్తర్వులు జారీ చేసింది. ముఖ్యంగా 9999, 0009,
6666 వంటి నంబర్లకు ధరలు విపరీతంగా పెరిగాయి. ఈ పెంపుతో ప్రభుత్వ ఆదాయం గణనీయంగా పెరుగుతుందని అంచనా. కాగా, ఆన్‌లైన్ దరఖాస్తు, వేలం విధానంలో ఎలాంటి మార్పు లేదు.కొత్త వాహనాలుకొనుగోలు చేసి వాటికి ఫ్యాన్సీ నంబర్లను రిజర్వ్ చేసుకోవాలనుకునే వారికి తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ భారీ షాక్ ఇచ్చింది. ప్రత్యేక నంబర్ల రిజిస్ట్రేషన్ రుసుములను ఏకంగా మూడు రెట్లు వరకు పెంచుతూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. 'మోటారు వెహికిల్స్ రూల్స్-1989'లోని నిబంధన 81కి సవరణ చేస్తూ రవాణా శాఖ శనివారం జీవో 77ను జారీ చేసింది. గతంలో జారీ చేసిన ప్రిలిమినరీ నోటిఫికేషన్‌పై ఎటువంటిఅభ్యంతరాలు రాకపోవడంతో.. ప్రభుత్వం తుది నోటిఫికేషన్‌ను ప్రకటించింది. ఇందులో ప్రత్యేక నంబర్లకు చెల్లించాల్సిన కొత్త రేట్లను స్పష్టంగా వెల్లడించింది. ఈ పెరిగిన ధరలు వెంటనే అమల్లోకి వస్తాయని అధికారులు
తెలిపారు.ముఖ్యమైన, అత్యధిక డిమాండ్ ఉన్న ఫ్యాన్సీ నంబర్ల రిజిస్ట్రేషన్ ఫీజులు భారీగా పెరిగాయి. 9999 నెంబర్‌కు గతంలో రూ. 50 వేలు ఉండగా.. ఇప్పుడు రూ. 1.50 లక్షలకు పెంచారు. 0009.0001 నెంబర్‌కు గతంలో రూ. 50వేలు ఉండగా.. ప్రస్తుతం రూ. లక్షకు పెంచారు. 6666 నెంబర్‌కు గతంలో రూ. 30 వేలు ఉండగా.. ప్రస్తుతం రూ.లక్షకు పెంచారు.
99, 999, 3333, 4444, 5555, 7777లకు: రూ.50 వేలు
5, 6, 7, 123, 333, 1234, 2727, 3456, 6789, 8888 నంబర్లకు: రూ.40 వేలు
3, 111, 234, 5678, 1818, 1999 నంబర్లకు: రూ.30 వేలు
2, 4, 8, 77, 786, 1233, 4567, 4777 వంటి నంబర్లకు: రూ.20 వేలు
ఇతర నంబర్లకు(కార్లు,, ఇతర వాహనాలు): రూ.6 వేలు
ఇతర నంబర్లకు(బైకులకు): రూ.3 వేలు
ఈ భారీ పెంపుదల ద్వారా ప్రభుత్వానికి ఆదాయం గణనీయంగా పెరుగుతుందని అంచనా. ఫ్యాన్సీ నంబర్ల కోసం డిమాండ్ పెరుగుతున్న నేపథ్యంలో ఈ ధరల పెంపు సరైనదేనని రవాణా శాఖ వర్గాలు చెబుతున్నాయి.
ప్రత్యేక నంబర్లకు దరఖాస్తు, వేలం విధానంప్రత్యేక నంబర్లను కేటాయించే విధానంలో ఎటువంటి మార్పు లేదు, కానీ ప్రక్రియ మొత్తం ఆన్‌లైన్‌లో పారదర్శకంగా జరుగుతుందని అధికారులు వెల్లడించారు.వాహన యజమానులు ప్రతిరోజూ ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు.దరఖాస్తులను తప్పనిసరిగా
%www.transport.telangana.gov.in%అ
నే అధికారిక పోర్టల్ ద్వారానే సమర్పించాలి.ఒకే ఫ్యాన్సీ నంబర్ కోసం ఒకటి కంటే ఎక్కు దరఖాస్తులు వచ్చిన పక్షంలో, అదే రోజు మధ్యాహ్నం 2 గంటల నుంచి 4 గంటల వరకు ఆన్‌లైన్ బిడ్డింగ్ (వేలం) నిర్వహిస్తారు.వేలంలో అత్యధిక మొత్తాన్ని చెల్లించడానికి సిద్ధపడిన వారికి ఆ నంబరు కేటాయించబడుతుంది.ఆన్‌లైన్ బిడ్డింగ్‌లో పాల్గొని, నంబరు గెలవని వారికి వారు చెల్లించిన రిజర్వేషన్ రుసుములో 10 శాతంమినహాయింపు ఉంటుంది. మిగిలిన మొత్తం రీఫండ్ చేయబడుతుంది.ప్రత్యేక నంబరు కేటాయించిన తర్వాత, వాహన రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తవుతుంది. అనంతరం యజమాని 15 రోజుల్లోగా రిజిస్ట్రేషన్ కోసం వాహనాన్ని
రవాణా కార్యాలయంలో చూపించాల్సి ఉంటుంది.నిర్దేశించిన 15 రోజుల గడువులోగా వాహనాన్ని చూపించడంలో విఫలమైతే, ప్రత్యేక నంబరు రిజర్వేషన్ రద్దవుతుందని రవాణా శాఖ స్పష్టం చేసింది. చెల్లించిన ఫీజు తిరిగి చెల్లించబడదు.ఈ కొత్త జీవోతో ఫ్యాన్సీ నంబర్ల కోసం పోటీ మరింత పెరిగే అవకాశం ఉంది, అదే సమయంలో రాష్ట్ర ప్రభుత్వానికి గణనీయంగా ఆదాయం సమకూరనుంది.

## ఐ బొమ్మ రవి అరెస్టు కావడంతో సినీ ప్రముఖుల భేటీ

హైదరాబాద్ పెన్ పవర్: కమాండ్ కంట్రోల్ సెంటర్లో సీపీ సజ్జనార్ను చిరంజీవి, నాగార్జున, దిల్రాజు, రాజమౌళి, సురేష్బాబు తదితరులు కలిసారు. ఐ బొమ్మ రవి అరెస్టు కావడంతో వీరి భేటీ ప్రాధాన్యత సంతరించుకుంది..

## దుళ్ల చెరువుగట్టు వద్ద గల ఇంట్లో చోరీ.



హైదరాబాద్ పెన్ పవర్:రాజమండ్రి రూరల్ నియోజకవర్గం కడియం మండలం దుళ్ల చెరువు గట్టు వద్దగల ముసునూరి రత్నం ఇంట్లో చోరీ జరిగింది. అమలాపురంలోగల తన కుమార్తె ఇంటికి గత ఆదివారం వెళ్లగా, ఇంటి తాళాలు పగలగొట్టి ఉన్నాయని చుట్టూ ప్రక్కలవారు రత్నంకు సమాచారం అందించారు. రత్నం సోమవారం ఉదయం ఇంటికి వచ్చి తాళాలు పగలగొట్టి ఉన్నట్లు గుర్తించి గదులలో పరిశీలించగా గదిలో మంచం పై వస్తువులు చెల్లా చదురుగా ఉండి 7 కిలోల వెండి, లక్ష 75వేలు నగదు చోరీకి గురైనట్లు గుర్తించారు. చోరీ జరిగినట్లు కడియం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా సిఐ ఏ వెంకటేశ్వరరావు, క్లూస్ టీం, స్పెషల్ బ్రాంచ్ పోలీసులు సంఘటన స్థలానికి వచ్చి దర్యాప్తు చేపట్టారు.

## సి ఐ టి యు, మండల కమిటీ ఆధ్వర్యంలో గాంధీ చౌరస్తాలో ధర్నా..

హైదరాబాద్ పెన్ పవర్:భవన నిర్మాణ సంక్షేమ బోర్డు స్కీం లను ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇచ్చిన అనుమతులను రద్దు చేయాలని జమ్మికుంట సిఐటియు,మండల కమిటీ ఆధ్వర్యంలో గాంధీ చౌరస్తా వద్ద ,ధర్నా చేశారు. అనంతరం సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కొప్పుల శంకర్, మాట్లాడుతూతెలంగాణ బిల్డింగ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ సిఐటియు అనుబంధం జమ్మికుంట మండల కమిటీ ఆధ్వర్యంలో నిత్యం వందలాది మంది కార్మికులు జమ్మికుంట మండల కేంద్రం కు చుట్టుపక్కన మండలాల నుండి కూలి పని నిమిత్తం అడ్డా మీదికి వచ్చి జమ్మికుంట వీణవంక ప్రధాన రోడ్డుపై పనుల కోసం ఎదురు చూస్తుంటారని ఇప్పటికే గతంలో అనేక ప్రమాదాలు జరిగినాయి అని అక్కడ ఉన్నటువంటి షాపు యజమానులకు కూడా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, భవన నిర్మాణ కార్మికులకు జమ్మికుంట పట్టణ కేంద్రంలో ప్రత్యేక అడ్డా స్థలం కేటాయించి, అడ్డపై కనీస సౌకర్యాలు అయిన మంచినీరు, టాయిలెట్స్, ఏర్పాటు చేయాలని అలాగే రాష్ట్ర ప్రభుత్వం సిప్సి హెల్త్ చెకప్ ల పేరిట లక్షలాది సంక్షేమ బోర్డు నిధులను ప్రైవేటు ఏజెన్సీలకు ఇస్తుందని దీనిని వెంటనే ఆపివేయాలని , అలాగే పెండింగ్ క్లెయిమ్లను వెంటనే రిలీజ్ చేయాలని,లేబర్ కార్డు రెన్యువల్ తదితర క్లెయిమ్ల కోసం వెళ్లిన సందర్భంలో మీ సేవలో అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేస్తున్న మీ సేవలను సీజ్ చేయాలని, నిబంధనలు విరుద్ధంగా సర్వీస్ ఛార్జెస్ వసూలు చేస్తున్నారని, కార్మిక శాఖ లో మామూలు తీసుకుంటున్న అధికారులను పై చర్యలు తీసుకోవాలని, హుజురాబాద్ కార్మిక శాఖ కార్యాలయం కు కార్మికులు వెళ్తే పనులు కావడం లేదని,కార్మికులకంటే కార్డులు చేయించే బ్రోకర్ ఏజెంట్లు ద్వారానే పనులు,క్లైములు తొందరగా అవుతున్నాయని వీటన్నింటి సమస్యల పరిష్కారం కోసం దశలవారీగా సిఐటీయు, ఆధ్వర్యంలో ఆందోళన పోరాటాలు చేపడతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బిల్డింగ్ సంఘం యూనియన్ జిల్లా ఉపాధ్యక్షురాలు గిరా రాజకుమారి, యూనియన్ మండల నాయకులు పూదరి స్వామి గౌడ్, నరాల స్వరూప, స్టీఫెన్ రాజు, భాగ్య, లక్ష్మి, సురేఖ, తిరుపతి, సంపత్,రత్నాకర్, రాజన్న, తదితరులు పాల్గొన్నారు...

## కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో లయన్స్ క్లబ్ అల్పాహార వితరణ




**కరీంనగర్ పెన్ పవర్:**లయన్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 320జి ఆధ్వర్యంలో కాల్వ రవి యాదవ్ %-% సుమలత దంపతుల వివాహ వార్షికోత్సవం సందర్భంగా సోమవారం కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో ఉచిత అల్పాహార వితరణకార్యక్రమం నిర్వహించారు. మీల్స్ ఆన్ వీల్స్ సేవా కార్యక్రమం భాగంగా లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ బొమ్మకల్ ( ఎం జె ఎఫ్) వారి సౌజన్యంతో ఈ సేవా కార్యక్రమం 869వ రోజుకు చేరుకుంది. ఉదయం నిర్వహించిన ఈకార్యక్రమంలో 200 మందికి పైగా అవసరార్థులకు అల్పాహారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మీల్స్ ఆన్ వీల్స్ చీఫ్ కోఆర్డినేటర్ లయన్ రావికంటి కృష్ణ కిషోర్, లయన్ కాల్వ రవి యాదవ్, లయన్ చింతలకిషన్ పటేల్, లయన్ బట్టు రాజేందర్, లయన్ కామిరెడ్డి నరసింహారెడ్డి, లయన్ మసినేని చక్రధర్, లయన్ ఆసిరి సుమన్, లయన్ బద్దం మల్లారెడ్డి, లయన్ పాత కిరణ్ కుమార్, లయన్ జిల్లా కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ నేత కళ్యాడపు ఆగన్న మరణ వార్త నన్ను తీవ్రంగా కలిచివేసింది



**హైదరాబాద్ పెన్ పవర్:** సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు, అజాతశత్రువు, కాపు వాడకు చెందిన కళ్యాడపు ఆగయ్య మరణ వార్త నన్ను తీవ్రంగా కలిచివేసింది. తెలుగుదేశం పార్టీలో క్రియాశీలక కార్యకర్తగా తన రాజకీయ జీవితాన్నిప్రారంభించి మహానేత ఎన్.టి. రామారావు ప్రియమైన శిష్యునిగా ఆ పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి విశ్వాసపాత్రునిగా పనిచేసిన ఆగయ్య జీవితం తెరిచిన పుస్తకం లాంటిది, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి ప్రముఖ టిడిపి నాయకులలో కళ్యాడపు ఆగయ్య ఒకరు, విలువలతో కూడిన రాజకీయాలను చేసిన వారు ఎంతోమందికి ఆదర్శం, అంత గొప్ప నాయకులు దూరమవడం నిజంగా బాధాకరం, కళ్యాడపు ఆగయ్య మృతి పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ, వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను.

# రైతు నష్టాలను ఆదుకోని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు

**జయశంకర్ భూపాలపల్లి పెన్ పవర్:** తెలంగాణ రైతు పోరాట వేదిక రాష్ట్ర కన్వీనర్ దాసరి రమేష్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో సోమవారం విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ రైతే రాజు అనే మాట కాలం చెల్లింది అరుకాలం కష్టపడి దేశానికి అన్నం పెడుతున్న రైతులను ఆదుకోని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎందుకు వద్దు పత్తి కొనాలంటూ బతిమిలాడే పరిస్థితి ఏర్పడిందని అన్నారు.. ఒకవైపు ప్రకృతి సహకరించ పోవడం మరోవైపు అధికారులు మిల్లర్ల సమన్వయం లోపం కొనుగోలు కేంద్రాల వద్ద తాలు తేమ తదితర కారణాలతో తిరస్కరించడం జరుగుతున్నది. వరి పత్తి పంటలను పండించే రైతులు అనేక కష్టాలు ఎదుర్కొంటున్నారు ముఖ్యంగా పత్తి కొనుగోలు విషయంలో కేంద్ర ప్రభుత్వం తెచ్చిన కొత్త నిబంధనలు రైతులకు ఇబ్బందులు కలిగిస్తున్నాయి. సాగు చేసిన కాలము నుండి వర్షాలు వరదలు కారణంగా తెగుళ్లు కాయ నల్లవారడం పత్తి ఆరిపోవడం లాంటి సమస్యలతో సతమతమవుతున్నారు పంటను కాపాడడానికి సర్వం ధార పోశారు పెట్టుబడులు పెరిగాయి యూరియా ధర పెరిగిన వెనకాడ లేదు దిగుబడులు వచ్చేసరికి సరికొత్త సమస్యలు పత్తి రైతులను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి కష్టపడి పత్తి తీసి మార్కెట్ కి తీసుకెళితే సవా లక్ష సమస్యలు ఎదురవుతున్నాయి తేమశాతం కారణంగా మద్దతు ధర పొందేందుకు ఇబ్బందులు పడుతున్నారు అధిక వర్షాల వల్ల పత్తి నాణ్యత తగ్గి తేమ ఎక్కువగా ఉండడంతో కొనుగోలు కేంద్రాల్లో తిరస్కరిస్తున్నారు అదే సమయంలో వ్యాపారులు పత్తిని అమ్మడానికి బదులుగా రైతులు స్థానిక వ్యాపారుల నుండి అప్పులు తీసుకోవలసి వస్తుంది వారు అధిక వడ్డీ వసూలు చేస్తున్నారు పత్తి కొనుగోలులో రైతులు అనేక సవాళ్లను ఎదుర్కొనవలసి వస్తుంది అధిక వర్షాల వల్ల దిగుబడి తగ్గడం కూలీల కొరత నాణ్యత ప్రమాణాలకు సంబంధించిన సమస్యలు ప్రభుత్వ నిబంధనలు సరైన మద్దతు ధర లభించకపోవడం వంటి ప్రధాన సమస్యలు ప్రస్తుతం రైతులు కనీస మద్దతు ధర లభించక తమ పంటను అమ్ముకోవడానికి ఇబ్బందులు పడుతున్నారు దుక్కి దున్నడం మొదలు పంట కోత వరకు మోకనైజేషన్ ఆధారపడక తప్పడం లేదు ట్రాక్టర్ల యంత్రాల కిరాయిలు కూడా పెరిగి తడిసి మోపెడౌతున్నాయి ఇంధన ధరలు ఇప్పుడు రైతులకు అదనపు భారంగా మారుతున్నాయి దీనితో రైతులు పాత పద్ధతిలో సాగు చేయలేక కొత్త పద్ధతిలో ధరలు భరించలేక పండించిన పంటకు కనీస ధర రాక ఇబ్బందులు పడుతున్నారు చిన్న సన్నకారు రైతుల పరిస్థితి చాలా దారుణంగా మారింది. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పండించిన పంటకు మద్దతు ధర ఇచ్చి రైతులను ఆదుకోవాలని రమేష్ కోరారు.

# ప్రమాదాల నివారణకు కసరత్తు...

**హైదరాబాద్ పెన్ పవర్:**రోడ్డు భద్రతపై అవగాహన పెంచేందుకు ఏర్పాటుచేసిన అరైవ్ %౦% అలైవ్' రోడ్డు ప్రమాదాల నివారణ కార్యక్రమం రోడ్డు ప్రమాదాలు తగ్గించడమే లక్ష్యంగా తీసుకున్న ముఖ్యమైన చర్యగా సీపీ పేర్కొన్నారు రాజీవ్ రహదారిపై తరుచూ రోడ్డు ప్రమాదాల వలన ప్రజల ప్రాణల భద్రతను దృష్టిలో ఉంచుకొని ప్రమాదాల నివారణకు చర్యలకు డిజిపి గారు చేపట్టిన "అరైవ్.. అలైవ్" కార్యక్రమం లో భాగంగా రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా, ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్ హెచ్ ఆర్ కె సంస్థ అధికారులతో కలిసి గోదావరిఖని బి – గెస్ట్ హౌస్ మూల మలుపు వద్ద, ఇందారం క్రాస్ రోడ్.వద్ద బ్లాక్ స్పాట్ ను సందర్శించారు. ఈ సందర్భంగా మూలమలుపు వద్ద ఏర్పాటు చేస్తున్నా ఐలాండ్ ల ఏర్పాటు డిజైన్, గతంలో ప్రమాదాలు జరగడానికి గల కారణాలు, ప్రమాదాల నివారణ చర్యలు, రేడియం బ్లింకర్స్, స్టడ్స్, సిసి కెమెరాల ఏర్పాటు ప్రమాద స్థలాల గుర్తింపు, తదితర అంశాలపై అధికారులతో చర్చించి దిశా నిర్దేశం చేశారు. రోడ్డు సేఫ్టీ కమిటీ లు ఏర్పాటు చేసి ప్రమాదాలపై క్షేత్ర స్థాయిలో బ్లాక్ స్పాట్ లను సందర్శించి, కారణాలపై సమీక్షా జరిపి నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. సీపీ మాట్లాడుతూ.. రోడ్డు ప్రమాదాలకు గురై ఎన్నో కుటుంబాలు మనోవేదనకు గురవుతున్నాయని, కుటుంబాలు దెబ్బతింటున్నాయని, ప్రతిరోజూ జరుగుతున్న ప్రమాదాలను గుర్తు పెట్టుకొని ప్రజల్లో భద్రతపై అవగాహన తప్పనిసరిగా పెరగాలని తెలిపారు. మద్యం సేవించి వాహనం నడపడం, రాంగ్‌సైడ్ డ్రైవింగ్, సిగ్నల్ జంపింగ్ వంటి నిర్లక్ష్యపు చర్యలే ఈ ప్రమాదాలకు ప్రధాన కారణాలని చెప్పారు. ట్రాఫిక్ నియమాలు పాటించని వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. 'అరైవ్ అలైవ్' కార్యక్రమాన్ని ప్రతి ఇంటికి, ప్రతి వ్యక్తికి చేరవేసి, ప్రమాదరహిత రామగుండం కమీషనరేట్ గా నిర్మించేందుకు పోలీసులు కట్టుబడి ఉన్నారని సీపీ స్పష్టం చేశారు.అరైవ్ అలైవ్ ద్వారా విద్యార్థుల్లో, యువతలో రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించడమే కాకుండా, ట్రాఫిక్ నియమాలను పాటించాల్సిన అవసరాన్ని కూడా స్పష్టంగా తెలియజేశారు.ఈ కార్యక్రమం లో గోదావరిఖని 1 టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేన రెడ్డి, రామగుండం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజేశ్వర్ రావు, రోడ్ సేఫ్టీ టీమ్ ఇన్స్పెక్టర్ రమేష్ బాబు, మంచిర్యాల ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ, ఎస్ఐ లు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మేడారం మహాజాతరకు వచ్చే భక్తులకు మెరుగైన సౌకర్యాలు

**హైదరాబాద్ పెన్ పవర్:** వచ్చే ఏడాది జనవరి లో జరుగనున్న మేడారం మహా జాతరకు వచ్చే భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తున్నామని, జాతరకు వచ్చే భక్తుల కోసం సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం భారీగా నిధులుకేటాయించిందన్నారు. ్హపాలపల్లి నియోజకవర్గం గణపురం మండలం గాంధీనగర్ గ్రామంలో, భూపాలపల్లి మండలం కమలాపూర్ క్రాస్ రోడ్డు వద్ద రోడ్ల విస్తరణ, పునరుద్ధరణ పనులకు సోమవారం శంకుస్థాపనలుచేశారు. ముందుగా రూ.25 కోట్లతో గాంధీనగర్(గణపురం మండలం) టు జంగాలపల్లి(ములుగు జిల్లా) పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం రూ.25 కోట్లతో కమలాపూర్(భూపాలపల్లి మండలం) టుపసరా(ములుగు జిల్లా) వరకు రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రపంచ ప్రసిద్ధ గిరిజన మేడారం సమ్మక్క%-% సారక్క జాతర సమీపిస్తున్న నేపథ్యంలో, జాతరకు వెళ్లే మార్గాలలో ఎక్కడా రోడ్ల కారణంగా ప్రయాణికులకు అసౌకర్యం కలగకుండా చూడటమే సీఎం ప్రజా ప్రభుత్వ లక్ష్యమన్నారు. అందుకనుగుణంగా ఈ మార్గాలల్లో బీటీ రోడ్ల విస్తరణ, పునరుద్ధరణ, మరమ్మత్తులు పనులను వేగంగా పూర్తి చేసి, మేడారం జాతర ప్రారంభం నాటికి అన్ని రహదారులను పూర్తిస్థాయిలో సిద్ధం చేస్తామన్నారు. సదరు కాంట్రాక్టర్లు పనులు ఆలస్యం చేయకుండా, నాణ్యత విషయంలో రాజీపడకుండా, నిర్దిష్టగడువులోపు పనులు పూర్తి చేయాలని ఆదేశించారు.

# రైతు సమస్యలను ప్రస్తావించే శక్తిలేని కేంద్రం



**జయశంకర్ భూపాలపల్లి.: పెన్ పవర్:**ఉమ్మడి వరంగల్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొన్న భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి, వరంగల్ వెస్ట్ మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ మరియు స్టేషన్ ఘనపూర్ మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య మరియు బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు...

ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గండ్ర మాట్లాడుతూ...ఈ రోజు ఆసియాలోనే అతిపెద్ద మార్కెట్ అయినటువంటి వరంగల్ మార్కెట్ గాని,తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఈరోజు మార్కెట్ శాఖ అధికారికంగా విడుదలచేసిన బులిటెన్ లో ఎవరు కూడా పత్తి తీసుకురావద్దని,మేము చెప్పే వరకు పత్తి తీసుకురావద్దని చేసిన ఆదేశాలను బట్టి చూస్తే ఈ ప్రభుత్వం రైతుల పట్ల చూపిస్తున్న నిర్లక్ష్యధోరణి అర్థమవుతుంది.

పత్తి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడంలో వహించిన నిర్లక్ష్యం కారణం వల్ల రైతులు పత్తిని సకాలంలో అమ్మకపోవడం వల్ల అకాల వర్షాలకు పత్తి తడిచిపోయింది.ఈ రోజు కారణాలు చెప్తూ పత్తి తేమగా ఉంది, పత్తి రంగు మారింది, నాణ్యత లేదని కుంటి సాకులు చెప్తు పత్తి కొనుగోలు చేయకపోగా, రైతులకు కనీసం మద్దతు ధర ఇవ్వడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఈ రోజు పత్తి కొనుగోలు చేయలేము అని చెప్పి మిల్లర్లు సమ్మెకి దిగారు,దానివల్ల ఈరోజు పత్తి కొనుగోలు ఆగిపోయింది.

కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు నిర్దిష్టమైనటువంటి విధానం లేదు రైతుల విషయంలో.ఎందుకంటే కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఉండగా కూడా ఇంపోర్ట్ డ్యూటీస్ తగ్గించడం వల్ల, విదేశాల నుండి పత్తి కొనుగోలు చేయడం వల్ల ఈ రోజు రైతులు ఇబ్బంది పడుతున్నారు.

నిజంగా ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే స్పిన్నింగ్ ఇండస్ట్రీస్ కి ఇన్సెంటివ్ ఇస్తే ఈ పరిస్థితి వచ్చేది కాదు అని అన్నారు.

ఈ రోజు రాష్ట్ర ప్రభుత్వం ఎంత సేపు రాజకీయాలపై పెట్టిన దృష్టి రైతు సమస్యల మీద పెడితే ఈ సమస్య ఉండదని అన్నారు.

ఈ రోజు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు గారు రైతు సమస్యలను గాలికి వదిలేసి రాజకీయాల వైపు దృష్టి పెడుతున్నారు. అయన మొన్నటి వరకు జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో తిరిగిండు కానీ ఏనాడూ రైతు మొఖాన చూడలేదు.

అకాల వర్షాలకు రైతులు తీవ్రమైన ఇబ్బందులు పడ్డారు.యూరియా దొరక్క రైతులు ఇబ్బంది పడితే ప్రేక్షక పాత్ర వహించిది తప్ప రైతుల పక్షాన నిలబడట్టువంటి పాపాన పోలేదు.

ఋణ మాఫీ కాలేదు, రైతులకు ఇస్తానటువంటి బోనస్ పైసలు అకౌంట్లల్లో పడలేదు.

బీజేపీ నుండి మన రాష్ట్రం నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న ఇద్దరు మంత్రులు ఉన్నారు, ఏనాడూ రైతు సమస్యల గురించి మాట్లాడలేదు, వాటిని ప్రస్తావించే శక్తి లేదు కాబట్టి ఇలాంటి మంత్రులు మన రాష్ట్రానికి అవసరమా..?

ఇలాంటి చేతకాని వ్యక్తులు తక్షణమే కిషన్ రెడ్డి,రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు తక్షణమే రాజీనామా చేయాలి.

ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరించే మీ వల్ల ఈ రాష్ట్రానికి, రైతులకు ఎటువంటి ఉపయోగం లేదు.

ఈ రోజు ప్రతిపక్ష పార్టీగా మా మీద గురుతరమైన బాధ్యత ఉంది. కాబట్టి ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని రైతుల పక్షాన డిమాండ్ చేస్తున్నాం, తక్షణమే పత్తి కొనుగోలు ప్రారంభించకపోతే రైతుల పక్షాన భారత రాష్ట్ర సమితి ఉద్యమం చేపడుతుందని హెచ్చరించారు.

ఈ జిల్లా నుండి ఇద్దరు మంత్రులు ఉన్నారు కొండా సురేఖ గారు కానీ, సీతక్క గారు ఉన్నారు కానీ ఏమిచేస్తున్నారు. అదే విదంగా పార్లమెంట్ సభ్యులు అధికార పక్షంలో 8 మంది, ప్రతి పక్షంలో 8 మంది ఉన్నప్పటికీ ఏ రోజు ఇక్కడి సమస్యలను ప్రస్థావించింది లేదు.

కబట్టు ఈ రోజు సాయంత్రం వరకు ప్రభుత్వాన్నికి గడువిస్తున్నాం, పత్తి కొనుగోలు ప్రారంభించాలి, అదే విధంగా వేసవి కాలం పంట వరి అయిపొయింది ఇంకా బోనస్ పైసలు పడలేదు,వానాకాలం పంట వరి ధాన్యం కొనుగోలు మొదలైంది కాబట్టి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని, అదే విదంగా రబీ, ఖరీఫ్ పంటల బోనస్ డబ్బులు కూడా వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తున్నాం. ఇదే విదంగా రైతుల పట్ల నిర్లక్ష్యం చూపితే రైతుల పక్షాన మా కార్యాచరణ ఉదృతం చేస్తామని హెచ్చరించారు.

# ఐక్యత మార్చ్ ను పురస్కరించుకొని సర్దార్ వల్లభాయ్ పటేల్ కు ఘనంగా నివాళులర్పించిన భారత సురక్ష సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజు...

**హైదరాబాద్ పెన్ పవర్:**
కొత్త బస్టాండ్ లో గల సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహానికి పూలమాలవేసి భారత సురక్ష సమితి నాయకులు ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సర్దార్ పటేల్ చేసిన కృషి వల్లనే ఈరోజు మనము సమైక్య భారతదేశాన్ని చూడగలుగుతున్నామని దేశంలోని 562 స్వదేశీ సంస్థానాలను ఇండియన్ యూనియన్ లో విలీనం చేసి ఇండియన్ బిస్మార్క్ గా పిలువబడినాడని



స్వతంత్రానంతరము భారతదేశానికి తొలి ఉప ప్రధానిగా హెూం మంత్రిగా సేవలందించాడని నిజాం నిరంకుశ పరిపాలన నుండి సైనిక చర్య ద్వారా తెలంగాణకు విముక్తి కల్పించి మనకు స్వేచ్ఛ వాయువులను ప్రసాదించిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు.

ఈ కార్యక్రమంలో సమరసత వేదిక జిల్లా అధ్యక్షులు చిట్ల గంగాధర్, సురక్ష సమితి ఉపాధ్యక్షులు వేముల పోచమల్లు, కార్యదర్శి సింగం గంగాధర్, బాసెట్టి ప్రభాకర్, కొత్తకొండ బాలన్న ,నరేందుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## కార్తీక దీపోత్సవం నిర్వహించిన కాప్రా సర్కిల్ శానిటేషన్ సిబ్బంది

**హైదరాబాద్ పెన్ పవర్:** కార్తీకమాసం చివరి సోమవారం పర్వదినాన్ని పురస్కరించుకుని, జీహెచ్ఎంసీ కాప్రా సర్కిల్ శానిటేషన్ (పారిశుద్ధ్య) సిబ్బంది ఆధ్వర్యంలో కాప్రా చెరువు వద్ద కార్తీక దీపోత్సవం కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శానిటేషన్ సూపర్‌వైజర్ సుదర్శన్ మాట్లాడుతూ, పూర్వకాలంలో ఋషులు వాతావరణ మార్పుల కారణంగా వచ్చే రోగాల నుండి ఉపశమనం పొందడానికి కార్తీక దీపాలను వెలిగించేవారని, తద్వారా క్రిమికీటకాలు నశిస్తాయని విశ్వసించేవారని వివరించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని ఆయన ప్రజలకు పరిశుభ్రత ఆవశ్యకతను గురించి వివరించారు. ప్రజలు చెత్తను రోడ్లపై లేదా ఖాళీ స్థలాల్లో వేయడం వల్లనేరోగాలు ప్రబలే అవకాశం ఉందని పేర్కొన్నారు. కావున, ప్రతి ఒక్కరూ చెత్తను ఆటోలు, రిక్షాలలోనే వేయాలని, పారిశుద్ధ్య నిర్వహణకు సహకరించాలని ఆయన కోరారు. ఈ దీపోత్సవ కార్యక్రమంలో డీసీ జగన్,డీ.ఎస్.డబ్ల్యూ.ఎం. గోపాల్, ఏ.ఎం.ఓ.హెచ్. మధుసూదన్, రాంకీ సూపర్‌వైజర్ నవీన్ రెడ్డి, ఎస్.ఎఫ్.ఏ.లు, జవాన్లు, డ్రైవర్లు మరియు ఇతర పారిశుద్ధ్య సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మైనర్ బాలికపై ఆత్యాచారం

**హైదరాబాద్ పెన్ పవర్:**తిరుపతి ఈస్ట్ పోలీస్ స్టేషన్ పరిధిలో మైనర్ బాలిక పై అత్యాచారం జరిగింది. స్కావెంజర్స్ కాలనీకి చెందిన 12 ఏళ్ల బాలిక పై ఇద్దరు యువకులు అత్యాచారం చేశారు. 12 ఏళ్ల మైనర్ గిరిజన బాలికను నవంబర్ 9వ తేదీన పీలేరుకు చెందిన బాలు (20),గుణ (26) లు శ్రీదేవి అనే మహిళ ద్వారా ట్రాప్ చేశారు. బాలు,గుణలు 12 ఏళ్ల మైనర్ బాలికను శ్రీనివాస మంగాపురం గాంధీపురంలోని ఓ ఇంటిలో నిర్బంధించి అత్యాచారం చేశారు. ఈ సంఘటన పై తిరుపతి ఈస్ట్ పోలీస్ స్టేషన్ లో నవంబర్ 12వ తేదీన పిర్యాదు చేశాం. ఫిర్యాదు చేస్తే ఇప్పటి వరకు పట్టించుకోలేదని కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేసారు.

## ఇమ్మిడి రవికి ముందు నుంచే క్రిమినల్ మెంటాలిటీ

**హైదరాబాద్ పెన్ పవర్:**ఇమ్మడి రవి మహారాష్ట్రలో ప్రహ్లాద్ కుమార్ అనే పేరుతో డ్రైవింగ్ లైసెన్స్, పాన్ కార్డు తీసుకున్నాడు. ఇమ్మడి రవికి ముందు నుండే క్రిమినల్ మెంటాలిటీ ఉందని హైదరాబాద్ నగర సీపీ సజ్జనార్ అన్నారు. కరేబియన్, ఫ్రాన్స్, దుబాయ్, నెదర్లాండ్స్, స్విట్జర్లాండ్ దేశాలలో తిరుగుతూ వెబ్సైట్స్ డిజైన్ చేస్తూ సినిమాలు అప్లోడ్ చేసేవాడు. 2019లో ఐ బొమ్మ వెబ్సైట్ను తెరిచి 110 డొమైన్లతో ఆపరేట్ చేసేవాడు. ఇమ్మడి రవి వెనకాల ఎవరున్నారు అనేది లోతుగా విచారణ చేస్తామని అయన అన్నారు.

## 46 మంది లో 18 మంది మహిళలు, 18పురుషులు, పది మంది చిన్నారులు

**హైదరాబాద్ పెన్ పవర్:**తఫ్సీర్ ఇక్బాల్ జాయింట్ సీపీ
సౌదీలో జరిగిన రోడ్డు ప్రమాదంపై హైదరాబాద్ జాయింట్ సీపీ తఫ్సీర్ ఇక్బాల్ వివరాలు వెల్లడించారు. హైదరాబాదు నుండి నాలుగు ఏజెన్సీల ద్వారా మొత్తం 54 మంది వెళ్లారు.. ప్రమాదం జరిగిన సమయంలో బస్సులో వీళ్లంతా ఉన్నారు. లి 46 మందిలో ఒక్కరు ప్రాణాలతో బయటపడ్డారు. లి 18 మంది మహిళలు, 18 మంది పురుషులు, పదిమంది చిన్నారులు ఈ ఘటనలో చనిపోయారని అన్నారు. ప్రాణాలతో బయటపడ్డ షోయబ్ అన్న యువకుడి పరిస్థితి గురించి ఇంకా పూర్తిగా తెలియాల్సి ఉంది. సౌదీలోని ఇండియన్ అంబాసి నుండి టీం సంఘటనా స్థలానికి వెళ్ళింది. ఏ ఆసుపత్రిలో బాధితులు ఉన్నారో చెక్ చేస్తున్నారు. 54 మందిలో 46 మంది బస్సులో వెళ్లగా మరో నలుగురు మక్కాలో ఉండిపోయారు, మరో నలుగురు కారులో బయలుదేరారు. ఈ 8 మంది క్షేమంగా ఉన్నట్లు తెలిసింది. బస్సు సౌదీ ప్రభుత్వానికి సంబంధించిన రవాణాశాఖ కు చెందినదని అయన అన్నారు.

## గోశామహల్ ,చాక్నవాడిలో కుంగిన 5అంతస్థుల భవనం

**హైదరాబాద్ పెన్ పవర్:**గోషామహల్ లోని చాక్నబాదిలో ఐదంతస్థుల భవనం కుంగిపోయింది. ప్రక్కన నిర్మిస్తున్న నూతన భవనం పిల్లర్స్ ప్రభావంతో తో ప్రక్కనే ఉన్న 5అంతస్థుల భవనానికి పెద్ద క్రాక్ వచ్చింది. జిహెచ్ఎంసి అధికారులకు సమాచారం ఇచ్చినా పట్టించుకోలేదని బాధితుల ఆరోపణ. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకున్నారు. ఘటనతో చుట్టుప్రక్కల స్థానికులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు.

## టేకులపల్లిలో కవిత పర్యటన



**హైదరాబాద్ పెన్ పవర్:**జాగృతి జనంబాట కార్యక్రమంలో భాగంగా ఖమ్మం జిల్లా పెనుబల్లి మండలం టేకులపల్లిలోని మోడల్ స్కూల్ ను తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత సందర్శించారు. హాస్టల్ భవనం పెచ్చులూడి ప్రమాదకారంగా ఉండటం, ఇటీవల భోజనంలో బొద్దింకలు, పురుగులు వచ్చి విద్యార్థులు అస్వస్థతకు గురి కావడం తదితర సమస్యలను విద్యార్థులను అడిగి వివరాలు తెలుసుకున్నారు.

## మన పార్టీలో గంజాయి, కలుపు మొక్కలు ఉన్నాయి టీపీసీసీ నేత సంపత్ కుమార్

**హైదరాబాద్ పెన్ పవర్:**కాంగ్రెస్ పార్టీని, ప్రభుత్వాన్ని ప్రక్షాళన చేయాలి. మన పార్టీలో గంజాయి, కలుపు మొక్కలున్నాయని ఆ పార్టీ నేత ఏఐసీసీ కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ అన్నారు. ఫిరాయింపు ఎమ్మెల్యేలు, నాయకుల పై సంపత్ కుమార్ విమర్శలు గుప్పించారు. పార్టీలో ఉన్న గంజాయి, కలుపు మొక్కలను ఏరి పారేయాలి అంటూ సొంత పార్టీపై మరోసారి విమర్శిస్తూ అధిష్టానంకు విజ్ఞప్తి చేపారు.

## రాగి గనిలో కూలిన వంతెన.. 32 మంది మృతి!


**హైదరాబాద్ పెన్ పవర్:**కాంగోలో ఘోర విషాదం చోటుచేసుకుంది. లువాలాబా ప్రావిన్స్లోని కలాండో రాగి గనిలో వంతెన కూలిపోవడంతో 32 మంది కార్మికులు మృతి చెందారని సమాచారం. కాల్పుల శబ్దం వినిపించడంతో కార్మికులు ఇరుకైనవంతెనపై పరుగులు తీస్తుండగా అది కుప్పకూలిందని అధికారులు తెలిపారు. ఘటన దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. లక్షలాది మందికి ఉపాధి ఇస్తున్న ఈ మైనింగ్ ప్రాంతంలో భద్రతా చర్యలు సరిగ్గాలేవని గని కార్మికులు ఆరోపించారు.

## అల్లూరు సింగంపట్ల వద్ద రోడ్డు ప్రమాదం..ఇద్దరు కూలీలు మృతి

**హైదరాబాద్ పెన్ పవర్:**అల్లూరు సింగంపట్ల జరిగిన రోడ్డు ప్రమదంలో ఇద్దరు కూలీలు మృతి చెందారు. సిమెంట్ బస్తాలుతో ఉన్న బొలెరో వాహనం బోల్తా కొట్టింది. ఆదేబొలెరో వాహనం లో 9 మంది భవన నిర్మాణ కూలీలు బెల్దారి కూలికివెళుతున్నారు. ఈ ప్రమాదం లో ఇద్దరు మృతి చెందారు. మిగిలిన వారికి గాయాలు అయ్యాయి. ??గాయాలు అయిన వారిని అల్లూరు ఆసుపత్రికి తరలించారు. బాధితులు కావలి సమీపంలోని బొట్లపాలెంకు చెందినవారిగా గుర్తించారు. ??కూలీలు అందరూ భవన నిర్మాణ పనులుకు వెళ్తుండగా ప్రమాదం జరిగింది.

# ఓపెన్ కాస్ట్ లో పరిహారం కాజేయడం పై ఆగ్రహం

**హైదరాబాద్ పెన్ పవర్:** మంచిర్యాల జిల్లా కాసిపేట మండలంలోని దుబ్బగూడెంలో గల కళ్యాణిఖని ఓపెన్ కాస్ట్ లో పరిహారం కాజేసేందుకు కుట్రలు చేస్తున్నారని, ఏళ్లుగా సాగులో ఉన్న వారికి అన్యాయం చేస్తున్నారని కళ్యాణిఖని ఓపెన్ కాస్ట్ కాసిపేట, దుబ్బగూడెం భూ బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం కాసిపేట మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్ భవనంలో కళ్యాణిఖని ఓపెన్ కాస్ట్ కాసిపేట, దుబ్బగూడెం భూ బాధితులు ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. కాసిపేట మండలంలోని దుబ్బగూడెం ఓపెన్ కాస్ట్ లో భూమి సాగు చేసుకున్నది మేమైతే, పరిహారం మాత్రం భూమికి సంబంధం లేని వారికి, అక్రమార్కులకు ఇచ్చేందుకు కుట్రలు చేస్తున్నారని మండి పడ్డారు. కాసిపేట మండలంలోని దుబ్బగూడెం శివారులోని 146 సర్వే నెంబర్ లోని 67 ఎకరాల భూములు మావి ఎన్నో ఏళ్లుగా సాగు చేశామని, కాని పరిహారం ఇవ్వకుండా ఇబ్బందులు పెడుతూ దొంగలకు పరిహారం ఇచ్చేందుకు కుట్రలు చేస్తున్నారన్నారు. సర్వే నెంబర్ 144లో భూములకు సంబందించి పరిహారం విషయంలో రూ.1.30 కోట్ల అవినీతి జరిగిందని, దీనిపై విచారణ చేయాలని డిమాండ్ చేశారు. డబ్బులు ఇవ్వకుండానే ఇచ్చినట్లు అధికారులు తెలుపుతున్నారన్నారు. ఓసీలో దుబ్బగూడెం గ్రామస్తులు కాకుండా దొంగతనంగా పరిహారం కోసం గ్రామంలోకి వచ్చిన దొంగలకు పరిహారం ఇచ్చారన్నారు. 70 ఏళ్ల నుంచి 67 ఎకరాల్లో సాగు చేసుకున్న 25 మంది రైతులకు నష్టం చేస్తున్నారన్నారు. మాకు న్యాయం చేసే వరకు ఓపెన్ కాస్ట్ ను అడ్డుకుంటామని, ఓసీకి గ్రామాన్ని తీయనీయమన్నారు. ఇటీవల వచ్చిన వారు ఎస్టీల పేరుతో పరిహారం కొట్టేద్దామని చూస్తున్నారని, వెంటనే అధికారులు వాటిని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సాగులో ఉన్న బీసీ లు, ఎస్సీలకు ఇవ్వమని, కాని భూముల్లో లేని



ఎస్టీలకు ఇస్తామని చెప్పడం దారుణమన్నారు. ఇదే ఓసీలో గతంలో బీసీలు, ఎస్సీలకు పరిహారం ఇచ్చిన అధికారులు, ఇప్పుడు మాత్రం ఎస్టీలకు ఇస్తామని చెప్పి 70 ఏళ్లుగా సాగులో ఉన్న మాకు కాకుండా కొత్తగా కొంతమంది పరిహారం కాజేసేందుకు వచ్చిన వారి పేర్లు పెట్టి పరిహారం కొట్టేద్దామని చూస్తున్నారన్నారు. కేకే ఓసీ భూముల నష్టపరిహారంలో భారీ అవకతవకలు జరిగాయనలన్నారు. దుబ్బగూడెం గ్రామ ప్రజల పూర్వీకుల నుండి సాగుచేసుకుంటూ వస్తున్న వ్యవసాయ భూములు కేకే ఓసీ ప్రాజెక్టు కారణంగా స్వాధీనం కానున్న నేపథ్యంలో నష్టపరిహారం ప్రక్రియలో తీవ్ర అక్రమాలు, అన్యాయాలు చోటుచేసుకున్నాయన్నారు. మా ఇళ్లకు సంబంధించిన నష్ట పరిహారం, ఫ్లాట్లు మాకు లభించినప్పటికీ, మా ఇళ్ల వెనక ఉన్న వ్యవసాయ భూములకు వచ్చిన రూ.1.30 కోట్ల నష్ట పరిహారం గ్రామ ప్రజలకు ఏ రూపంలోనూ చెల్లించబడలేదన్నారు. ఈ డబ్బులు కొందరు బ్రోకర్లు, ప్రభావశీలుల చేతుల్లో మాయమైపోయయన్నారు. ఈ విషయం పై గ్రామ ప్రజలు పలుమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ, రెవెన్యూ అధికారులు, సింగరేణి అధికారులు మూడు సార్లు సర్వే చేసినా కూడా ఈ సమస్యకు ఎటువంటి న్యాయమైన పరిష్కారం చూపలేదన్నారు. ఇప్పుడు అయితే అధికారులు కేవలం ఎస్టీలకు మాత్రమే పరిహారం ఇస్తామంటూ కొత్త గందరగోళాన్ని సృష్టిస్తున్నారన్నారు. ఇది గ్రామంలో నివసిస్తున్న ప్రతి వర్గానికి పూర్తిగా అన్యాయమని, భూములపై నష్టపరిహారం తీసుకున్న వారి వివరాలను పూర్తిగా విచారణ చేసి ప్రజలకు వెల్లడించాలన్నారు. నిజంగా ఇక్కడ పుట్టి పెరిగినవారి కుటుంబ చరిత్ర, నివాసం, పూర్వీకుల భూస్వామ్య వివరాలపై విస్తృత విచారణ చేయాలన్నారు. అవకతవకలకు కారణమైన అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విచారణ పూర్తయ్యే వరకు ఎవరికి కూడా నష్ట పరిహారం విడుదల చేయరాదన్నారు. సమగ్ర విచారణ జరపాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని, సంబంధిత శాఖలను వేడుకుంటున్నామని, మాకు న్యాయం జరగకుంటే ఆందోళనలు, నిరాహార దీక్షలు సహా ఏదైనా పెద్ద స్థాయి పోరాటానికి సిద్ధమని దుబ్బగూడెం గ్రామ ప్రజలు స్పష్టం చేశారు. ఈ విషయంపై ముఖ్యమంత్రి దృష్టికి కూడా నేరుగా తీసుకెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో దుబ్బగూడం, కాసిపేట ఓపెన్ కాస్ట్ భూ బాధితులు బిజ్జూరి రాయలింగు, కందికట్ల చంద్రకళ, గోనెల శ్రీనివాస్, రత్నం రామస్వామి, రామటంకి రాజేందర్ గోనె లచ్చయ్య, కలాలి బాల శంకర్, లక్ష్మీ, నగురారపు సుమన్, పోశం, అధిక సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఓట్ చోరికి వ్యతిరేకంగా గాంధీ భవన్ లో తెలంగాణ యువజన కాంగ్రెస్ మహా నిరసన కార్యక్రమం

**హైదరాబాద్ పెన్ పవర్:**సౌదీ అరేబియా బస్సు ప్రమాదంలో మృతి చెందిన వారికి యూత్ కాంగ్రెస్ నివాళులు.

ఓట్ చోరికి వ్యతిరేకంగా యూత్ కాంగ్రెస్ సభ్యుల నినాదాలు..మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.దేశ వ్యాప్తంగా ఓట్ చోరి ఏ విధంగా జరుగుతుందో రాహుల్ గాంధీ నిరూపించారు. ఎన్నికల కమిషన్ దానిని ఎందుకు చూపెట్టలేక పోయిందిబీజేపీ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి అనేక రకాలుగా ఓట్లు తొలగించి చోరికి పాల్పడుతోంది.

దేశ వ్యాప్తంగా ఓట్ చోరీ పై ఆనాడు స్వాతంత్ర్య ఉద్యమంలో దీర్ఘకాలిక పోరాటాలు చేసి ప్రాణ త్యాగాలు చేసిన వారసత్వం ఉన్న పార్టీగా ప్రజాస్వామ్యాన్ని కాపాడడానికి కాంగ్రెస్ పార్టీ నిరసనలు తెలుపుతుంది.తెలంగాణ యూత్ కాంగ్రెస్ సైనికులుగా ప్రజాస్వామ్యాన్ని కాపాడడానికి శక్తివంతంగా పని చేయాలి

దేశ వ్యాప్తంగా ఓట్ చోరి నిరసనలు ఉధృతం




చేయాలిఇది మన బాధ్యత. ప్రజాస్వామ్యాన్ని కాపాడడానికి ప్రజలకు అవగాహన కల్పించాలి.ప్రభుత్వ విధానాలు ఇంటింటికి తీసుకోపోవాలి


ఉప ఎన్నికల్లో ప్రతిపక్ష పార్టీలు అనేక రకాలుగా ఆరోపణలు చేసిన మన పై నమ్మకంతో గెలిపించారు.ప్రజల విశ్వాసాన్ని నమ్మకం తో గెలిచాంసౌదీ అరేబియా బస్సు ప్రమాదం లో 42 మంది మృతి చెందారు.. అందులో 16 మంది హైదరాబాద్ వారు ఉన్నారు.

ముఖ్యమంత్రి ప్రభుత్వం అన్ని రకాల చర్యలు చేపట్టింది.

ఎన్నారై అడ్వైజరీ కమిటీ వినోద్ ఆ చర్యల్లో ఉంది.వారి మృతిపట్ల ప్రగాఢ సంతాపాన్ని సానుభూతిని వ్యక్తం చేస్తున్న వారి కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుంది అన్ని రకాల చర్యలు తీసుకుంటుంది.

# షీ లీడ్స్ స్ఫూర్తి మహిళా బ్లూ కోల్ట్స్ విప్లవం

## కరీంనగర్‌లో వినూత్న పోలీసింగ్






**హైదరాబాద్ పెన్ పవర్:**మేమున్నాం అనే ధైర్యాన్ని భరోసాను కేవలం మాటల్లో కాదు, చేతల్లో చూపిస్తున్నారు కరీంనగర్ పోలీసు కమీషనరేట్‌లోని మహిళా పోలీసులు. పోలీసు శాఖలో కొత్త అధ్యాయానికి శ్రీకారం చుడుతూ, కరీంనగర్ పోలీసు కమీషనర్ గౌష్ ఆలం వినూత్నమైన షీ-లీడ్స్ శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. కేవలం ఆఫీస్ విధులకే పరిమితం కాకుండా, మహిళా పోలీసులను విజిబుల్ పోలీసింగ్ లో ముఖ్య భాగస్వామ్యం చేసేందుకు వారికి బ్లూ కోల్ట్స్, విధులు కేటాయించడం, ఈ ఆలోచన ఇప్పటికే సత్ఫలితాలనిస్తోంది. ప్రజలకు భద్రతపై మరింత దృఢమైన నమ్మకాన్ని కల్పించడంలో మహిళా బ్లూ కోల్ట్స్ కీలకపాత్ర పోషిస్తున్నారు.

అయితే క్షేత్ర స్థాయిలో సంఘటనలు ఎదురైనపుడు సమర్ధవంతంగా ఎదుర్కొనేలా మహిళా పోలీసులను తీర్చిదిద్దడం ఈ కార్యక్రమ ముఖ్యోద్దేశం అని సీపీ తెలిపారు.

**క్షేత్ర స్థాయిలో ఎదుర్కొనే సవాళ్లకు సమగ్ర శిక్షణ:**

పోలీసు శాఖలో విధులు నిర్వహించాలంటే శారీరక ధృడత్వంతో పాటు మానసికంగా కూడా ధృడంగా ఉండాలని, మనల్ని మనం రక్షించుకునే స్థితిలో ఉన్నపుడే ప్రజలను రక్షించగలం' అని సీపీ గౌష్ ఆలం ఈ సందర్భంగా ఉద్ఘాటించారు. ఈ నినాదానికి అనుగుణంగానే, దాదాపు 100 మంది మహిళా పోలీసులకు షీ టీమ్స్ సభ్యులతో సహా, రెండు దశల్లో కరీంనగర్ కమీషనరేట్ కేంద్రంలో ప్రత్యేక శిక్షణను అందిస్తున్నామని తెలిపారు.

కరాటే అన్ ఆర్మ్డ్ కంబాట్ కోర్స్,ఆత్మరక్షణ విద్యలో సుశిక్షితులుగా తీర్చిదిద్దడం ఈ శిక్షణ ప్రధాన లక్ష్యమని, వీరు తమను తాము రక్షించుకోవడమే కాక, ఆపదలో ఉన్న పౌరులకు రక్షణ కల్పించేలా వీరికి శిక్షణ అందిస్తున్నామన్నారు.

నిరసనకారుల నిర్వహణపై శిక్షణ: ధర్నాలు, నిరసనల్లో ముఖ్యంగా మహిళా నిరసనకారులను తరలించే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు మరియు మెళకువలుపై ప్రత్యేక శిక్షణ ఇస్తున్నారు. ఈ సున్నితమైన అంశాలను ఎలా సమర్ధంగా, మానవీయంగా నిర్వహించాలో నేర్పిస్తున్నామన్నారు.

**మానసిక ఒత్తిడి అధిగమనం:**

కఠినమైన క్షేత్ర స్థాయి విధుల్లో ఎదురయ్యే ఒత్తిడిని అధిగమించేందుకు, పోలీసులకు మానసిక ధృడత్వాన్ని పెంచేలా ఈ శిక్షణ కార్యక్రమాన్ని రూపొందించామని సీపీ తెలిపారు.

భరోసాకి కొత్త అర్థం.క్షేత్ర స్థాయిలో సంఘటనలు ఎదురైనపుడు, ఏ మాత్రం తొట్రుపాటు లేకుండా వాటిని ధైర్యంగా ఎదుర్కొనేలా ఈ శిక్షణ మహిళా పోలీసులను సన్నద్ధం చేస్తోంది. విధి నిర్వహణలో నిరంతర అప్రమత్తత అవసరమని, నేర్చుకున్న ఈ అంశాలను అవసరమైతే తప్పకుండా ఉపయోగించుకోవాలని సీపీ మహిళా పోలీసులకు సూచించారు.కరీంనగర్ పోలీసు కమీషనరేట్ తీసుకున్న ఈ షీ-లీడ్స్, చొరవ, మహిళా శక్తిని కేవలం కార్యాలయానికే పరిమితం చేయకుండా, ప్రజల్లోకి తీసుకెళ్లడం ద్వారా వారికి మరింత దగ్గరయ్యేలా చేస్తుందని సీపీ ఆశాభావం వ్యక్తం చేసారు. మహిళా బ్లూ కోల్ట్స్ బృందం వీధుల్లో తిరుగుతుంటే, తమకు రక్షణ ఉందనే ధైర్యం, ఆత్మవిశ్వాసం ప్రజల్లో మరింత పెరుగుతాయని సీపీ అభిప్రాయ పడ్డారు. ఈ వినూత్న సంస్కరణ ద్వారా కరీంనగర్ పోలీసు శాఖ కొత్త ఒరవడికి శ్రీకారం చుట్టి సత్ఫలితాలనిస్తుందని సీపీ ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ భీంరావు, ఏసీపీ శ్రీనివాస్ జి, వేణుగోపాల్, మాధవి కరాటే మాస్టర్ వసంత్ కుమార్ ఇతర ఇన్స్పెక్టర్లు మరియు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# యువతా రాజకీయాల్లోకి రావాలి!



**హైదరాబాద్ పెన్ పవర్:**

నవ భారత నిర్మాణంలో భాగస్వాములు కండి లేనిపక్షంలో రాజకీయ కుటుంబ వారసత్వమే కొనసాగే ప్రమాదముంది.సర్ధార్ వల్లభాయి పటేల్ ఆశయాలను కొనసాగించాల్సిన బాధ్యత మనందరిపై ఉందియువతకు కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పిలుపు..సౌదీ అరేబియా బస్సు ఘోర ప్రమాదంపట్ల దిగ్భ్రాంతిసౌదీ ప్రభుత్వంతో కేంద్రం సంప్రదింపులు చేస్తోందని వెల్లడి.

ఆ కుటుంబాలను అన్ని విధాలా ఆదుకుంటామని భరోసా.కరీంనగర్ లో వేలాది మందితో సర్దార్150 యూనిటీ మార్చ్ లో పాల్గొన్న కేంద్ర మంత్రివేలాది మంది యువత, విద్యార్థులతో కలిసి పాదయాత్ర చేస్తున్న బండి సంజయ్.

సర్దార్ వల్లభాయి పటేల్ ఆశయాలను నెరవేర్చేందుకు నేటి యువత రాజకీయాల్లోకి రావాలని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పిలుపునిచ్చారు. యువత రాజకీయాల్లోకి రాకుంటే దేశాన్ని కుటుంబ వారసత్వ రాజకీయాలు పట్టి పీడించే ప్రమాదముందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇది దేశానికి ఏ మాత్రం మంచి పరిణామం కాదన్నారు. వారసత్వ రాజకీయాలకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ తీవ్ర వ్యతిరేకమన్నారు. ప్రపంచంలో నెలకొన్న పోటీ, ఎదురవుతున్న సవాళ్లను భారత్ అధిగమించాలంటే తప్పనిసరిగా యువత రాజకీయాల్లోకి రావాల్సిన అవసరం ఉందన్నారు. ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయి పటేల్ 150 జయంతి ఉత్సవాల నేపథ్యంలో ఈరోజు కరీంనగర్ లోని ఎస్సారార్ కళాశాల నుండి నిర్వహించిన పాదయాత్రలో బండి సంజయ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి వేలాది మంది విద్యార్థులు, యువత హాజరై సంజయ్ తోపాటు నడిచారు. వారందరితో కలిసి పాదయాత్ర చేస్తూ బండి సంజయ్ ముందుకు సాగారు.

అంతకుముందు పాదయాత్ర ఆరంభంలో టీచర్, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీలు మల్క కొమరయ్య, అంజిరెడ్డి, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, పోలీస్ కమిషనర్ గౌస్ ఆలంతో కలిసి కేంద్ర మంత్రి బండి సంజయ్ మీడియాతో మాట్లాడారు. ఏమన్నారంటే:

భారత దేశ ఐక్యత కోసం తన జీవిత సర్వస్వాన్ని ధారపోసిన మహనీయుడు, ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయిపటేల్. దేశంలోని 560 సంస్థానాలను ఒకే జెండా కిందకు తీసుకొచ్చి భారతదేశాన్ని ఏకం చేసిన మహనీయుడు. పటేల్ లేకపోతే తెలంగాణకు విముక్తి కలిగేది కాదు. తెలంగాణను పాకిస్తాన్ లో కలపాలని లేదా ముస్లిం దేశంగా మార్చాలని ఆనాడు నిజాం రాజు కుట్రలు చేసిండు. ఒకవేళ తెలంగాణ భారత్ లో విలీనం కాకుండా మన పరిస్థితి ఎట్లుండేదో ఒక్క క్షణం ఆలోచించండి. మరో పాకిస్తాన్, మరో శ్రీలంక, మరో బంగ్లాదేశ్ లా మారి ఆకలి కేకలతో కల్లోల దేశంగా మారేది. ఇది ఆనాడే గ్రహించిన పటేల్ తెలంగాణకు స్వాతంత్ర్యం రాకుండా స్వతంత్ర్య రాజ్యంగా ఉంటే భారతమాత కడుపులో కేన్సర్ ఉన్నట్లేనని ప్రకటించి ఆపరేషన్ పోలో అంటే పోలీస్ యాక్షన్, పేరుతో నిజాం కుట్రలను భగ్నం చేసి తెలంగాణకు విముక్తి కల్పించిన సర్దార్ పటేల్ మనందరికీ ఆరాధ్యుడు. దేశంలో ఆధునిక సివిల్ సర్వీసెస్ ఐఏఎస్, ఐపీఎస్ వ్యవస్థను స్థాపించడంలో పటేల్ కీలక పాత్ర పోషించారు. క్రమశిక్షణ, నిష్ఠ, ధైర్యం, పరిపాలనా దీక్షత ఆయనకున్న ప్రధాన లక్షణాలు.అలాంటి మహనీయుడిని 150 జయంతి సందర్భంగా ప్రతి ఒక్కరూ స్మరించుకునేలా, ఆయన సిద్దాంతాలను కొనసాగించాలనే మహత్తర ఆశయంతో ప్రియతమ ప్రధాని నరేంద్రమోదీ ఆధ్వర్యంలోని కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో అక్టోబర్ 31 నుండి నవంబర్ 25 వరకు సర్దార్150 ఐక్యతా మార్చ్, పేరిట అనేక కార్యక్రమాలను నిర్వహిస్తోంది. ప్రతి జిల్లాలో విద్యార్థులను, యువతతో కలిసి ఎంపీలు, కేంద్ర మంత్రులు పాదయాత్రలు చేస్తున్నారు.

# ఆర్టీసీ డ్రైవర్ సుబ్బారెడ్డి సస్పెన్షన్ నిరసనగా కార్మికుల ఎర్ర బ్యాడ్జీలతో నిరసన

**హైదరాబాద్ పెన్ పవర్:**బద్వేల్ డిపో డ్రైవర్ సుబ్బారెడ్డి అక్రమ సస్పెన్షన్ వెంటనే రద్దు చేయాలని కోరుతూ 12 వ రోజు ఉద్యోగులందరూ ఎర్ర బ్యాడ్జీలు ధరించి గేట్ మీటింగ్ ఏర్పాటు చేశారు.ఇప్పటికైనా డిప్యూటీవో త్వరితగతిన విచారణ జరిపి సుబ్బిరెడ్డిని తిరిగి బద్వేల్ డిపో లో ఉద్యోగము చేయునట్లు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇప్పుడు ప్రభుత్వం ఆగస్టులో 15 నుండి అమలు చేస్తున్న స్రీ శక్తి పథకం విజయవంతం గా నడపడంలో ప్రముఖ భూమిక పోషిస్తున్న డ్రైవర్,కండక్టర్,మెకానిక్స్ అక్రమ సస్పెన్షన్,అక్రమ డిబేట్స్, ఛార్జి షీట్స్ రద్దు పరచాలని కోరారు. పోలీస్ వారు ఎఫ్ ఐ ఆర్ ఆపోజిట్ వాహన డ్రైవర్ పై నమోదు చేసినారు.మరియు మద్యము సేవించి ఆటో నడిపి నడిపినట్లు పరీక్ష చేయగా 206 %ఎస్త్ర% వచ్చినట్లు రిపోర్ట్ ఇచ్చినారు.ప్రయాణికులకు ఇబ్బంది కలుగకుండా సూపర్ లగ్జరీ బస్సులో 36 మంది ప్రయాణికులు ఎక్కువలసి ఉండవలసి ఉండగా 70 మంది ప్రయాణికులు ఎక్కించుకొని జాగ్రత్తగా మ్యాడ్రైవర్ నడుపుచున్నప్పటికీ ట్రాఫిక్ నియమనిబంధనలు ఉల్లంఘించి ఈ ప్రమాదానికి కారకులు అయ్యింది ఆటో డ్రైవర్.కాబట్టి ఇప్పటికైనా ఇటు ప్రభుత్వము కానీ , ఆర్టీసీ అధికారులు కానీ కలుగచేసుకొని మాకు న్యాయము చేయమని కోరారు. 18.11.2025 వ తేదీ నుంచి డి పి టి ఓ కడవ వారి ఆఫీసు ముందు రీజియన్ వ్యాప్తంగా నిరవధిక రిలే నిరాహార దీక్షలు చేపట్టనున్నట్లు తెలిపారు

.ఈ సమావేశం సురా జనార్దన్ రావు వర్కింగ్ ప్రెసిడెంట్ ఆధ్వర్యంలో జరిగినది ఈ సమావేశము నందు డిపో సెక్రటరీ చంద్రయ్య సీనియర్ నాయకులు కేవీ రమణ ఎమ్మెస్ రాయుడు .రాయుడు సీనియర్ నాయకులు సిసిఎస్ డెలిగేట్.మల్లికార్జున , వై ప్రసాద్ ఆర్ బాబు .బాల డ్రైవర్ మన్యం అబ్రహం హనీఫ్ కమల్ ఎస్ కే భాష గ్యారేజ్ నందు అడిషనల్ సెక్రెటరీ శ్రీధర్, శాలీష, శ్రీనివాసులు బాదుల్లా నరసింహులు భారీ సంఖ్యలో ఉద్యోగస్తులు పాల్గొన్నారు.